ప్రజాశక్తి

ఆదివారం 14 జులై 2024 | 8 పేజీలు

ప్రకాశం | బాపట్ల

రెండు జిల్లాల

ఎస్పీలు బదిలీ

- ప్రకాశం నూతన ఎస్‌పిగా దామోదర్
- బాపట్ల ఎస్‌పిగా తుషార్‌డూడి నియామకం

నూతన ఎస్పీలు దామోదర్, తుషార్‌డూడి (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం, బాపట్ల జిల్లాల ఎస్పీలు గరుడ్ సుమిత్ సునీల్, వకుల్‌జిందాల్ బదిలీ అయ్యారు. వారి స్థానంలో ప్రకాశం జిల్లా ఎస్పీగా ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న ఏఆర్.దామోదర్‌ను, బాపట్ల ఎస్పీగా తుషార్‌డూడీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2018 బ్యాచ్‌కి చెందిన తుషార్‌డూడి స్వస్థలం రాజస్థాన్‌లోని ఝున్‌ఝును నగరం. బి.టెక్ ఐ.ఐ.టి ఇండోర్ లో చదివారు. కర్నూలులో ఐ.పి.ఎస్ శిక్షణ పూర్తి చేశారు. గ్రేహౌండ్స్‌లో అసాల్ట్ కమాండర్‌గా సర్వీస్ లో చేరి చింతపల్లి ఏ.ఎస్.పి గా విధులు నిర్వర్తిస్తూ.. వై.ఎస్.ఆర్ జిల్లా అదనపు ఎస్.పి(అడ్మిన్) గా బాధ్యతలు చేపట్టారు. ఉద్యోగోన్నతి పొంది గుంటూరు జిల్లా ఎస్పీ గా 2024 ఫిబ్రవరిలో బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాకు బదిలీ అయ్యారు. బాపట్ల జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఎస్పీగా విధులు నిర్వహించిన వకుల్ జిందాల్ విజయనగరం జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. ప్రకాశం జిల్లా ఎస్‌పి బదిలీ అవుతారన్న ఊహాగానాల నేపథ్యంలో శనివారం ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్‌ను ప్రభుత్వం ▶ 2లో

ఖరీఫ్ సాగు ఆశాజనకం

- గతేడాది కన్నా సాగు పెరుగుదల
- వర్షాలూ సాధారణం కన్నా ఎక్కువ నమోదు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వర్షాలు అడపాదడపా కురవడంతో ఖరీఫ్ సాగు ఆశాజనకంగానే కనిపిస్తోంది. గతేడాదితో పోలిస్తే సాగు విస్తీర్ణం పెరుగుదల ఉంది. వర్షాలు కూడా సాధారణ వర్షపాతం మించి కురినట్లు నమోదయ్యాయి. ఇంకా పుంజుకోవాలి. సాగు వేగంగా సాగాల్సి ఉంది. పంటల సాగు చాలా స్వల్పంగానే ఉంది. సాధారణ విస్తీర్ణం చూస్తే ఖరీఫ్‌లో అన్ని రకాల పంటలు కలిపి 2,02,249 హెక్టార్లుండగా ఇప్పటివరకూ 14,284 హెక్టార్లు సాగయింది. అంటే 7.06 శాతం సాగు జరిగింది. గతేడాది ఇదే సమయానికి 5,529 హెక్టార్లు వేశారు. సాగు ఆశాజనకంగానే ఉన్నట్లు జేడిఏ శ్రీనివాసరావు తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు అందిస్తున్నామని వెల్లడించారు. వర్షాలు చూస్తే జూన్‌లో 57.9 మి.మీ.లు కురవాల్సి ఉండగా.. 82.3 మి.మీ.లు కురిసింది. ఈ నెలలో 36.4 మి.మీ.లు కురిసింది. 23 మండలాల్లో ఎక్కువగా వర్షపాతం ఉన్నట్లు నమోదుకాగా 8 మండలాల్లో సాధారణ వర్షపాతం ఉన్నట్లు తేలింది. 7 మండలాల్లో తగ్గుదల ఉంది. ఇక సాగైన పంటలను పరిశీలిస్తే వరి 134 హెక్టార్లు, జొన్న 12.40 హెక్టార్లు, సజ్జ 1211.22 హెక్టార్లు, మొక్కజొన్న 712.80 హెక్టార్లు, కొర్ర 1165 హెక్టార్లు, పెసర 78, కంది 1382, నువ్వు 1642, ఆముదం 228.20 హెక్టార్లు, వేరుశనగ 240 హెక్టార్లలో సాగయ్యాయి. టమోటా ఇతర కూరగయాల సాగు 286 హెక్టార్లలో సాగయ్యాయి. ఈ నెలాఖరుకు పంటల సాగు బాగా పెరిగే అవకాశాలున్నాయి. గతేడాది వర్షాలు సకాలంలో కురవనందున ఖరీఫ్‌తో పాటు రబీని కరువు వెంటాడింది. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది వర్షాలు ఆశాజనకంగా ఉంటాయని రైతులు భావిస్తున్నారు. ఏదేమైనా సాగు వేగంగా సాగాల్సి ఉంది. అందుకు వ్యవసాయ శాఖ దృష్టి సారించాలి.

మత్స్యకారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

8లో ▲

క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు కృషి

- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల
- జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ సెలక్షన్ టోర్నమెంట్ ప్రారంభం

8లో ▲

విద్య, వైద్యానికి పెద్దపీట

- పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం
- వైసీపీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప.. ప్రజలకు చేసిందేమీ లేదు
- రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి స్వామి

రోగుల సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-పొదిలి

విద్య, వైద్యం ఆరోగ్యానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం జిల్లాలోని పొదిలిలో ప్రాంతీయ వైద్యశాలను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి గోడలపై ఆనాటి ముఖ్యమంత్రి జగన్ ఫొటోలు ఉండటంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ప్రభుత్వ భవనాలపై నాటి ముఖ్యమంత్రి ఫొటోలు ఉండటం ఏంటని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆస్పత్రిలో రికార్డులు పరిశీలించి, ఆస్పత్రిలో అందుతున్న వైద్యం గురించి మంత్రి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యులు ఉన్నా వైద్యం చేయకుండా రోగులను బయట ఆసుపత్రులకు పంపిస్తున్నారని రోగులు, స్థానిక ప్రజలు మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలను ఏదో ఉద్ధరించామంటూ గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, అందుకు ఈ ఆసుపత్రిలో పరిస్థితులే నిదర్శనమన్నారు. ఆస్పత్రిలో రోగులకు సరిపడా పరికరాలు అందుబాటులో లేవన్నారు. రక్త నిల్వ కేంద్రం ఉన్నా రోగులకు ఉపయోగపడం లేదన్నారు. త్వరలోనే ఆసుపత్రికి కావలసిన పరికరాలు అందుబాటులోకి తెస్తామని, రక్తనిల్వ కేంద్రం కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. వైసిపి హయాంలో మాదిరి ఉద్యోగులు నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని, ఉద్యోగులతో తమ ప్రభుత్వం ఫ్రెండ్లీగా ఉంటుందని, ఉద్యోగులు కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, మర్రిపూడి మాజీ జడ్‌పిటిసి తుళ్లూరి వెంకట నరసింహం, మండల, పట్టణ టిడిపి అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా ఖుర్దూస్, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ చక్రవర్తి, డాక్టర్ రఫీ, ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు పంచి ఇచ్చి...
కష్ట, సుఖాలలో తోడుగా నిలిచి..
కుటుంబ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి..
మా ఇంటి గృహలక్ష్మిగా జీవితంలో
సగభాగమైన నీవు అకాల మృత్యువుతో
భౌతికంగా నేడు మాకు దూరమైనా..
నీవు లేవన్న నిజాన్ని, మనఃసాక్షి గా
అంగీకరించలేక..మనో వేదనతో..
నీవు పంచిన జ్ఞాపకాలను నిత్యం
స్మరించు కుంటూ.. మీ పవిత్ర ఆత్మకు శాంతి
చేకూరాలని కోరుకుంటూ...
అశృనయనాలతో అంజలి ఘటిస్తూ..

కీ. శే. శ్రీమతి మద్దినేడి పార్వతి గారు
గ్రామ సర్పంచ్
నూజిల్లపల్లి గ్రామ పంచాయతీ
పంగులూరు (మం), బాపట్ల (జిల్లా)

భర్త :
మద్దినేడి ఆంజనేయులు
(పున్నయ్య గారి)

కుమారుడు - కోడలు
మద్దినేడి వెంకట సుబ్బారావు
మద్దినేడి లక్ష్మి తులసి

కుమార్తెలు - అల్లుళ్ళు : మద్దినేని పావని కుమారి - కోటేశ్వరరావు
మద్దినేని సువర్చలాదేవి - ఆంజనేయులు
పోపూరి శ్రీదేవి - శ్రీనివాసరావు
మరియు మనుమరాండ్రు, మనుమలు, బంధుమిత్రులు

గమనిక.. కీ. శే.శ్రీమతి మద్దినేడి పార్వతి గారి పెద్దకర్మ 14-07-2024,ఆదివారం నూజిల్లపల్లి గ్రామం లోని మా స్వగృహం నందు జరుగునని తెలియజేయడమైనది.

పాస్‌పోర్ట్ పోయినది.

చీరాల 2 పోలీసు స్టేషను పరిదిలో గల కొత్తపేట లో నా యొక్క పాస్ పోర్ట్ (T3493507) జెరాక్స్ తీయించుకొనీ తిరిగి వెళుతుండగా దారి మధ్యలో పోయినది. ఎవరికన్నా దొరికినచో T,సూర్యతేజ, శ్రీ సాయి బాలాజీ రెసిడెన్సీ, ఫ్లాట్ నెంబర్ 7, కొత్తపేట, చీరాల- 523157 సంప్రదించ గలరు, లేదా ఈ నంబర్ కి కాల్ చేయగలరు. 9014173626

BEFORE THE COMMISSIONER FOR WORKMEN COMPENSATION-cum-DEPUTY COMMMISSIONER OF LABOUR, CIRCLE-1, AT: R.T.C 'X' ROADS, HYDERABAD.
E.C. No. 28 of 2023

Between:
Mr.Challa Satya Babu **...Applicant**
AND
M/s. Vemuri Kaveri Travels & another
...Opposite Parties

To.
M/s. Vemuri Kaveri Travels, Rep by its Managing Partner, Mr.V.Vinod Kumar Guptas Square, 60 Feet Road, ONGOLE, A.P-523001.
Sir,
Please take NOTICE that, the Appoicant has filed the above E.C. No28 of 2023 for compensation for the injuries and resultant disability suffered in the road accident that occurred on 02.01 2022 during and in the course of employment while driving your bus bearing No. AP 27UB-1641. The said case EC No. 28 of 2023 is posted on 18.07.2024 at 03.00 PM. for your appearance and to file counter Kindly make it convent to be present in the said date and time, before the Hon'ble court, in person or through your counsel, failing which further steps will be ordered.
Please take this NOTICE
BY THE ORDER OF THE COURT

SD
K.VENKATA RAO,
Advocate, 9849742902
Flat No 203, Raghav Apartment, 9-1-91, S.D. Road, Secundrabad-500 003

17న కారంచేడు నరమేధ నిరసన స్మారక సభలు

మాట్లాడుతున్న నీలం నాగేంద్రరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కారంచేడు మారణ హోమంలో అమరులైన దళితులకు నివాళిగా ఈ నెల 17న స్మారక సభలు నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడుతూ, కారంచేడు నరమేధంలో అశువులు బాసిన మాదిగల నెత్తుటిధార దళిత ఉద్యమానికి నాంది పలికిందన్నారు. 1985 జూలై 17న కారంచేడు పెత్తందారుల దాడిలో వందలాదిమంది గాయపడ్డారని, దుడ్డు వందనం, దుడ్డు రమేష్, తేళ్ల మోషే, తేళ్ల ముత్తయ్య, తేళ్ల యెహెూషువా, దుడ్డు అబ్రాహాంలు మరణించారన్నారు. ఈ మారణహోమంతో రగిలిపోయిన దళిత బహుజనులు ఆత్మగౌరవం కోసం దళిత మహాసభను ప్రకటించారన్నారు. కారంచేడు మారణ హోమం తరువాత మాల, మాదిగ, కొందరు బహుజన యువకులు తమ చదువులు ఆపేసి, దళిత ఉద్యమం కోసం జీవితాలను త్యాగం చేశారన్నారు. కారంచేడు ఉద్యమం దేశవ్యాప్తంగా దళిత యువతను చైతన్యం చేసిందన్నారు. ఉవ్వెత్తున ఎగిసిన దళిత ఉద్యమం దేశంలోని దళితులకు ఆత్మస్థైర్యాన్ని ఇచ్చిందన్నారు. ఈ నెల 17న వాడవాడలా కారంచేడు మృతవీరుల, దళిత ఉద్యమకారుల స్మారక సభలు నిర్వహించాలని నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాలమహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి, వరకుమార్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్ నెంబర్.222/2021

అమరా వెంకట రవికుమార్ ... వాది
వర్సెస్
పబ్బిశెట్టి సుబ్రహ్మణ్యం ... ప్రతివాది

To
పబ్బిశెట్టి సుబ్రహ్మణ్యం, తండ్రి పెరుమాళ్ళు,
వయసు 45 సంవత్సరాలు,
నివాసం : ఉప్పుగుండూరు గ్రామం,
నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా,

పై నెంబర్ గల కేసులో వాది మీపై ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొను నిమిత్తం దావా వేసినాడు సదరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపించి నను ఉద్దేశపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచుండుట చేత కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేది : 05-08-2024 వాయిదా వేసి ఉన్నారు కావున మీరు ఆరోజు ఉదయం 10:30కి మీరు గానీ మీ తరపునవకీలు ద్వారా గాని హాజరై తగు సమాధానము తెలుపుకోన వలెను లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
పైనీడి సుబ్బరావు
అడ్వకేట్,ఒంగోలు

ఎస్పీలు బదిలీ..

(మొదటిపేజీ తరువాయి)

బదిలీ చేసింది. ఆయనకు పోస్టింగ్ ఇవ్వకుండా డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులలో పేర్కొంది. జిల్లా ఎస్పి గరుడ్ సుమిత్ సునీల్ కేవలం మూడు నెలలు మాత్రమే జిల్లాలో పనిచేయటం గమనార్హం. కొత్త ఎస్పిగా నియమితులైన ఏఆర్ దామోదర్ స్వస్థలం చిత్తూరు జిల్లా తిరుపతి. ఏఆర్ దామోదర్ గతంలో ప్రకాశం జిల్లాలో ప్రొబేషనరీ డిఎస్పిగా మార్కాపురం డివిజన్‌లో పనిచేశారు. తరువాత ఎస్పిగా ఉద్యోగోన్నతి పొంది.. విజయనగరంలో విధులు నిర్వహించారు. ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపల్‌గా ఏఆర్ దామోదర్ గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2-3 రోజులలో విధులలో చేరే అవకాశం ఉంది.

కొండపిలోని పాదిలి రోడ్డులో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలిస్తున్న మంత్రి స్వామి

డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించండి

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

ప్రజాశక్తి-కొండపి

నియోజకవర్గ కేంద్రమైన కొండపిలో డ్రైనేజీ సమస్యను ఆర్అండ్‌బి అధికారులు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం కొండపిలోని పాదిలి రోడ్డులో పోలీసు స్టేషన్ దగ్గర నుంచి ఎస్‌బిఐ బ్యాంకు వరకు నిలిచి ఉన్న మురుగు నీరును మంత్రి స్వామి పరిశీలించారు. గత టిడిపి ప్రభుత్వంలో డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేశామని, వాటిని దుకాణాలదారులు పూర్తి స్థాయిలో మూసివేశారన్నారు. ఆయా డ్రైనేజీ కాలువలను గుర్తించి రోడ్డుపై నిలబడి ఉన్న నీరు వెంటనే పోయే మార్గాలను చూడాలని అధికారులకు సూచించారు. కొండపిలోని పాదిలి రోడ్డులో నిలిచి ఉన్న నీరు పోయేందుకు శాశ్వత మార్గం కోసం రూ.28 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ముందు మురుగునీరు పోయే విధంగా చూసి వెంటనే అక్కడ సిసి లేయర్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా కొండపి పట్టణంలో వర్షపు నీరు ఎక్కడ నిలిచినా వెంటనే అక్కడ డ్రైనేజీ కాలువలను గుర్తించి నీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీని తీసేముందు షాపు యజమానులకు తెలియచేసి వారి షాపుల ముందు ఉన్న వాటిని తొలగించుకోవాలని సూచించాలన్నారు. టిడిపి ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్అండ్‌బి డిఈ మాధవరావు, ఆర్అండ్‌బి జెఈ దీప్తి, ఆర్అండ్‌బి సిబ్బంది, మాజీ ఏఎంసి చైర్మన్ జి రామయ్యచౌదరి, మండలంలోని నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీయుత ప్రకాశం జిల్లా ఒకటవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో ఒంగోలు.
E.P.NO. 498/2018
In
A.C.NO.M.V.R(S.F) 162/2016

మెసర్స్ సుందరం ఫైనాన్స్ లిమిటెడ్ చెన్నై,
రెప్ బై అధరైజ్డ్ ఆఫీసర్, బ్రాంచ్ మేనేజర్
.....పిటిషనర్/D.H.R
వర్సెస్
పాడి వీరాంజనేయులు & మరొకరు
...... రెస్పాండెంట్స్/JDRs

నోటీసు

To
JDR NO : 1
పాడి వీరాంజనేయులు,
S/o రామకృష్ణయ్య, R/o డోర్ నెంబర్7-287,
BSR స్ట్రీట్,అభయ్ నగర్,చీమకుర్తి ప్రకాశం జిల్లా.

పై నెంబర్ కేసులో మీకు నోటీసులు పంపించిననూ చేరనందున కోర్టు వారు ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా రూల్ 66నోటీసులు జారీ చేయడమైనది.సదరు పై నెంబర్ కేసు తేదీ 29-08-2024 కు మీ హాజరు కొరకు వాయిదా ఉన్నది. కావున తేదీ 29-08-2024కు ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లాయర్ ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు పై కోర్టు నందు తెలపగలరు లేనియెడల మీకు ఎటువంటి అభ్యంతరము లేవని భావించి శ్రీయుత కోర్టు వారు తగు ఉత్తర్వులు చేయగలరు.

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ రూల్ 66 నోటీసు జారీ చేయడం అయినది

తేది : 10-07-2024
ఒంగోలు

ఇట్లు,
బొజ్జ సురేంద్ర చక్రవర్తి
షేక్ ఉస్మాన్ సాహెబ్,
అడ్వకేట్స్, ఒంగోలు
సెల్ నెంబర్ 9848440105

స్థిరాస్తి వేలం ప్రకటన
మహారాజశ్రీ ఒంగోలు 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
E.P.No:7/2017
O.S.No : 244/2013

కొత్తపల్లి శివన్నారాయణ ...Decree Holder
వర్సెస్
వేమూరి రాజేష్ ... Judgement Debtor

పై నెంబరు ఇ.పి.లో జెడిఆర్ వేమూరి రాజేష్ తాలూకు అటాచ్ మెంట్ అయిన క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థిని తేది:01-08-2024 పై తెలిపిన 1వఅదనపు జిల్లాజడ్జి వారి కోర్టులో ఉదయం 10:30 గం.లకు కోర్టు వారు వేలం నిర్వహించెదరు. కావున కొనుగోలు చేయదలచిన వారు వేలం షరతులకు లోబడి వేలంలో పాల్గొని సదరు ఆస్థిని వేలం పాడుకొనవచ్చును.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా - ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్- ఒంగోలు పట్టణం - పత్తివారి వీధి-3వ వార్డు-5వ బ్లాకు-టౌన్ సర్వే నెం.167-డోర్.నెం.18-1-20- ఎస్.సి.నెం.141,13526-గ్రౌండ్ ఫ్లోరు-ఫస్ట్ ఫ్లోరు- 1224 చ.అ.లేదా 17 గదులు లేదా 136 చఎగ? లేదా 114.24 చ.మీ-కట్టుబడి విస్తీర్ణం 1183 చ.అ. గ్రౌండు ఫ్లోరు-396చ.అ.ఫస్ట్‌ఫ్లోరు ఈ క్రింది హద్దులలో :
తూర్పు : ప్రత్తివారి బజారు - ఈ దిశ 12 అ.లు
దక్షిణం : ఈ ఆస్థికి మరియు బల్ల మహాలక్ష్మమ్మ ఆస్థికి మధ్య గల ఉమ్మడి గోడ ఈ దిశ 102 అ.
పడమర : ఉమ్మడి వరసందు ఈ దిశ 12 అ.
ఉత్తరం : ఈ ఆస్థికి మరియు అద్దేపల్లి సుబ్బారావు ఆస్థికి మధ్యగల ఉమ్మడి గోడ ఈ దిశ 102 అ.
డిహెచ్ఐర్ విలువ : రూ.50,00,000/-
అమీనా విలువ : రూ.85,00,000/-
మార్కెట్ విలువ : రూ 52,39,340/-
వేలం తేది : 01-08-2024
ఎఫ్.హెచ్.తేది : 08-08-2024
(బై కోర్ట్ ఆర్డర్)

ఒంగోలు.
తేది 12-07-2024

ఇట్లు
పంగులూరి గోవిందయ్య
డి.హెచ్.ఆర్ తరపున న్యాయవాది
ఒంగోలు

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A NO :347/2023
IN
I.A NO: 276/2022
IN
A.S NO: 6/2021

జంపని వెంకటేశ్వర్లు ..... పిటిషనర్/ అప్పిలెంట్
మరియు
జంపని సంపూర్ణమ్మ (డైడ్) .... మరియు ఇతరులు
.... రెస్పాండెంట్స్ / to R9 &ప్రపోజ్డ్ రెస్పాండెంట్స్ R 11to R 13

రెస్పాండెంట్స్ 11 to 13
1. పొట్లూరి రమేష్ బాబు,తండ్రి రామారావు**(R11)**
2. పొట్లూరి రాజేష్ తండ్రి రమేష్ బాబు **(R12)**
3. పొట్లూరి అభినాష్ తండ్రి రమేష్ బాబు **(R13)**

పై వారి నివాసం :
డేగరమూడి H/o రాజుపాలెం గ్రామం,
మార్టూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు అప్పీల్లో పిటీషనరు దాఖలు చేసిన పిటిషన్ గురించి మీకు ఏమైనా ఆక్షేపణలు యున్న యెడల మీరు స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని 20-08-2024 న ఉదయం 10.30 గం.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

అద్దంకి **జె.రామచంద్రరావు**
13-07-2024 **బి.కాం., బి.ఎల్.,**
పిటీషనరు తరపు అడ్వకేట్

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A NO :346/2023
IN
I.A NO: 275/2022
IN
A.S NO: 6/2021

జంపని వెంకటేశ్వర్లు ..... పిటిషనర్/ అప్పిలెంట్
మరియు
జంపని సంపూర్ణమ్మ (డైడ్).... మరియు ఇతరులు
.... రెస్పాండెంట్స్ / R1 to R9 &ప్రపోజ్డ్ రెస్పాండెంట్స్ R11to R 13

రెస్పాండెంట్స్ 11 to 13
1. పొట్లూరి రమేష్ బాబు, తండ్రి రామారావు**(R11)**
2. పొట్లూరి రాజేష్ తండ్రి రమేష్ బాబు **(R12)**
3. పొట్లూరి అభినాష్ తండ్రి రమేష్‌బాబు **(R13)**

పై వారి నివాసం :
డేగరమూడి H/o రాజుపాలెం గ్రామం,
మార్టూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు అప్పీల్లో పిటీషనరు దాఖలు చేసిన పిటిషన్ గురించి మీకు ఏమైనా ఆక్షేపణలు యున్న యెడల మీరు స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని 20-08-2024 న ఉదయం 10.30 గం.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేనియెడల సదరు విషయమై మీపరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

అద్దంకి **జె.రామచంద్రరావు**
13-07-2024 **బి.కాం., బి.ఎల్.,**
పిటీషనరు తరపు అడ్వకేట్

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A NO :348/2023
IN
I.A NO: 277/2022
IN
A.S NO: 6/2021

జంపని వెంకటేశ్వర్లు ..... పిటిషనర్/ అప్పిలెంట్
మరియు
జంపని సంపూర్ణమ్మ (డైడ్) .... మరియుఇతరులు
...రెస్పాండెంట్స్ / R1 to R9 & ప్రపోజ్డ్ రెస్పాండెంట్స్ R 11to R 13

రెస్పాండెంట్స్ 11 to 13
1. పొట్లూరి రమేష్ బాబు, తండ్రి రామారావు**(R11)**
2. పొట్లూరి రాజేష్ తండ్రి రమేష్ బాబు **(R12)**
3. పొట్లూరి అభినాష్ తండ్రి రమేష్ బాబు (R13)

పై వారి నివాసం
డేగరమూడి H/o రాజుపాలెం గ్రామం, మార్టూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు అప్పీల్లో పిటీషనరు దాఖలు చేసిన పిటిషన్ గురించి మీకు ఏమైనా ఆక్షేపణలు యున్న యెడల మీరు స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని 20.08.2024 న ఉదయం 10.30 గం.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

అద్దంకి **జె.రామచంద్రరావు**
13-07-2024 **బి.కాం., బి.ఎల్.,**
పిటీషనరు తరపు అడ్వకేట్

ప్రభుత్వ భూములు పరాధీనం

యథేచ్ఛగా ఆక్రమించి ఇతరులకు అమ్ముకున్న వైనం

అధికారులు గుర్తించినా చర్యలు శూన్యం

ప్రజాశక్తి-తర్లుపాడు

లక్షలు విలువైన ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయి. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించడమే కాకుండా ఇతరులకు విక్రయించి లక్షలు గడించారు. అక్రమంగా బోరు కనెక్షన్లు ఏర్పాటు చేసుకొని ప్రైవేటు ట్యాంకర్లకు నీటిని అమ్ముకుంటూ లక్షలు దండుకున్నారు. ఈ వ్యవహారమంతా గత ప్రభుత్వ హయాంలో జరిగినా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

మండలంలోని కేతగుడిపి సచివాలయ పరిధిలోని బుడ్డపల్లి గ్రామాన్ని ఆనుకొని 137/6 సర్వే నెంబరులో

అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన బోరు

సుమారు 1.31 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. లక్షలు విలువ చేసే భూమి కావడంతో ఈ భూమిని ఆనుకుని ఉన్న పక్క పొలానికి చెందిన తమ్మిశెట్టి ఏడుకొండలు అనే వ్యక్తి ఆ భూమిపై కన్నేశాడు. ప్రభుత్వ భూమిని తన పట్టా భూమిగా చూపించి, సెంటు రూ.70 వేలు చొప్పున గ్రామంలోని 20 మందికి అమ్ముకొని, లక్షలు ఆర్జించాడు. సంవత్సరాలుగా ఇదే ప్రభుత్వ భూమిలో అనుమతులు లేకుండా నీటి బోరును ఏర్పాటు చేసుకొని, ప్రైవేటు ట్యాంకర్లకు నీటిని అమ్ముకొని లక్షలు దండుకున్నాడు. ఈ తతంగం అంతా వైసిపి నేతల కనుసన్నల్లోనే జరిగినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ గ్రామ టిడిపి నాయకులు ఈ ప్రభుత్వ భూమి ఆక్రమణను వెలికి తీశారు. దీంతో ప్రభుత్వ భూమిని కొన్నామని తెలుసుకున్న బాధితులు లబోదిబోమంటున్నారు. ఈ విషయమై బాధితులతో కలిసి టిడిపి నాయకులు ఇటీవల మార్కాపురంలో జరిగిన ప్రజా వేదిక కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియాకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ మార్కాపురం సబ్‌కలెక్టర్ రాహుల్ మీనాకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. సబ్ కలెక్టర్ ఆదేశాలతో తర్లుపాడు తహసీల్దార్ అబ్దుల్ హమీద్ తన సిబ్బందితో బుడ్డపల్లిలోని ప్రభుత్వ భూమి పరిశీలించారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు కట్టినట్లు నిర్ధారించి, నివేదికను సబ్ కలెక్టర్‌కు అందజేస్తానని తెలిపారు. పరిశీలించి వెళ్లి పది రోజులు గడిచినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదే భూమిలోని అనుమతులు లేని నీటిబోరుకి, గ్రామస్తుల ఫిర్యాదు మేరకు విద్యుత్ ఏఈ

ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

హనుమాన్ నాయక్ విద్యుత్ కనెక్షన్ కట్ చేశారు. సబ్ కలెక్టర్‌కు సమర్పించిన నివేదికలో అక్రమ నీటి బోరు గురించి తహసీల్దార్ పొందుపరచలేదని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూముల ఆక్రమణలను అరికట్టాలని, అక్రమ నీటి బోర్ కనెక్షన్లను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆక్రమణదారులకు నోటీసులు పంపిస్తాం

మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ఆదేశాలతో మండలంలోని కేతగుడిపి సచివాలయ పరిధిలో గల సర్వే నెంబర్ 137/6 లోని ప్రభుత్వ భూమిని పరిశీలించి, కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని గుర్తించాము. నివేదికను సబ్ కలెక్టర్‌కు పంపడం జరిగింది. ఆక్రమణదారులు అందరికీ నోటీసులు అందజేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

- తహసీల్దార్ అబ్దుల్ హమీద్

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు

ప్రజాశక్తి-సిఎస్ పురం

కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఘటన మండలంలోని పెద్ద గోగులపల్లి గ్రామానికి సమీపంలో శనివారం గింది. విద్యుత్ శాఖకు చెందిన ఓ ఉద్యోగి సిఎస్ పురం నుంచి కనిగిరి వెళ్తుండగా పెద్దగోగులపల్లి గ్రామం వద్ద రోడ్డుపై అడ్డంగా గేదెలు రావడంతో వాటిని తప్పించబోయి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో స్తంభం పూర్తిగా విరిగి కిందపడిపోయింది. దీంతో విద్యుత్ వైర్లు తెగి రోడ్డుమీద పడ్డాయి. ఈ ప్రమాద ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. పెను ప్రమాదం తప్పినట్లు అయిందని స్థానికులు చర్చించుకున్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డాక్టర్ సురేష్

అప్రమత్తంగా ఉండాలి

గిరిజన పాఠశాలలను సందర్శించిన జిల్లా వైద్యశాఖాధికారి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

విద్యార్థుల ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ అన్నారు. శనివారం మండలంలోని చింతల, కొర్రపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని పెద్ద దోర్నాల, అయినముక్కల, కొర్రపోలు, చింతల గూడెంలలోని గిరిజన పాఠశాలలను ఆయన సందర్శించారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పరిసరాలను పరిశీలించి అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. ఏదైనా అనారోగ్య లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. వైద్య సిబ్బంది తరచూ రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతల, కొర్రపోలు వైద్యాధికారులు డాక్టర్ యం.యాగ్నిక్, డాక్టర్ ఆర్ సాయి ప్రశాంతి, ఏ శంకర్ రెడ్డి, డాక్టర్ టి లక్ష్మీ నారాయణ, పిహెచ్‌యన్ పి సూర్య కుమారి, సూపర్ వైజర్ కే పద్మావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సాంబయ్య సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సీపీఐ నేత యరజర్ల సాంబయ్య సేవలు మరువలేనివని సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య అన్నారు. శనివారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో యరజర్ల సాంబయ్య 10వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ సాంబయ్య లైన్‌మెన్‌గా పనిచేస్తూ కమ్యూనిస్టు పార్టీలో పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడారని అన్నారు. 1983లో కామ్రేడ్ పూలసుబ్బయ్య గెలుపు కోసం ఎనలేని కృషి చేశారన్నారు. పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కెవి కృష్ణగౌడ్, వై వెంకట శివయ్య, బాణాల రామయ్య, మొగిలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు చేసిందని మహిళపై దాడి

ప్రజాశక్తి-మద్దిపాడు

ఆవు తోకను కత్తిరించారని ఫిర్యాదు చేసిన మహిళపై అదే కాలనీకి చెందిన మహిళలు దాడి చేశారు. ఈ ఘటన మండల పరిధిలోని ఇనమనమెల్లూరులో శనివారం జరిగింది. గ్రామంలోని ఎంపీసీ నగర్‌కు చెందిన ఓ మహిళ తన ఆవు తోకను కట్ చేశారని మద్దిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో తమ పైన ఫిర్యాదు చేసిందనే కోపంతో ఆ మహిళపై అదే కాలనీకి చెందిన పలువురు మహిళలు దాడి చేశారు. ఈ దాడి ఘటనలో మహేశ్వరి అనే మహిళ గాయపడింది. చికిత్స నిమిత్తం ఆమెను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

గాయాలపాలైన యువకులు

రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి మండలంలోని ఎర్రగుడిపాడు రోడ్డు జంక్షన్ సమీపంలో ఒంగోలు-కర్నూలు రోడ్డుపై జరిగిన మోటార్ బైక్ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అందిన వివరాలు ప్రకారం నలుగురు యువకులు మోటార్ సైకిల్ పై శ్రీశైలం వెళ్లి శనివారం సాయంత్రం ఒంగోలు వస్తున్నారు. ఈ క్రమంలో ఎర్రగుడిపాడు జంక్షన్ రోడ్డు దగ్గరకు రాగానే ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

ప్రభుత్వ వైద్యశాలకు ఫ్రీజర్ అందజేత

ప్రజాశక్తి - కొమరోలు

కొమరోలు మండలంలో దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ మరియు దాతల సహకారంతో శనివారం ప్రభుత్వ వైద్యశాలకు ఉచితంగా డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల చైర్మన్ కామూరి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ చైతన్య దీపక్‌లు పాల్గొని మాట్లాడారు. దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వారిని అభినందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులకు డెడ్ బాడీ ప్రిజర్ అందించినందుకు వారికి కతజ్ఞతలు తెలిపారు. దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లోక్కు శరత్ బాబు మాట్లాడుతూ ఏ కుటుంబంలో అయినా ప్రమాదవశాత్తు వ్యక్తి మరణిస్తే బంధువులు చివరి చూపు చూసుకోవటానికి రావడానికి సమయం పడుతుందని, అటువంటి వారికి ఇబ్బందులు లేకుండా ఈ ఫ్రీజర్ బాక్స్‌ను అందజేసినట్లు తెలిపారు. ఈ ఫ్రీజర్ బాక్స్ కొమరోలు ప్రభుత్వ వైద్యశాలలో

ఫ్రీజర్‌ను ప్రారంభిస్తున్న దాతలు

అందరికీ అందుబాటులో ఉంటుందని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారుమంచి చిన్న పీరయ్య, సిద్దయ్య, సునీల్ కుమార్ నాయుడు, సుమన్, రామ్ మోహన్, బెంజిమెన్, అంజి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రంగభూమి కళాకారులతో యంయల్ఏ దామచర్ల జనార్దన్‌రావు

ఘనంగా 'రంగభూమి' వార్షికోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలోని సివిఎన్ రీడింగ్ రూమ్ నందు జిల్లా రంగభూమి కళాకారుల సంఘం 7వ వార్షికోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ను కళాకారులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, కార్పొరేట్ మలగా రమేష్, రంగభూమి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు అందుకుంటున్న కందిమళ్ల నిర్మల

ఇన్నర్ వీల్ క్లబ్‌కు అవార్డుల పంట

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

సమాజ సేవలో ముందుండి పలు అభివృద్ధి పథకాలు పేదల ముందుకు తీసుకెళ్లడంలో విశేష కృషి చేసిన కోలలపూడి ఇన్నర్ వీల్ క్లబ్ శతాబ్దికి రాష్ట్ర స్థాయిలో అవార్డులు దక్కాయి. ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్రం నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ శతాబ్ది అధ్యక్షురాలు కందిమళ్ల నిర్మల 315జిల్లా అధ్యక్షురాలు సునీత జైన్స్, జిల్లా చైర్మన్ కోలా విజయలక్ష్మి చేతుల మీదుగా ఉత్తమ అధ్యక్షురాలు అవార్డును అందుకున్నారు. క్లబ్ తరపున 71ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తిచేసినందుకు మరో 11సర్టిఫికెట్లు కోలలపూడి శతాబ్దికి అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఇన్నర్ వీల్ క్లబ్ ఉత్తమ అవార్డులు అందుకున్నందుకు రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు బసవరాములు, రావి అంకమ్మ చౌదరి, కొర్రపాటి కాజారావు, ఆంజనేయులు, కోలలపూడి సర్పంచ్ మోరపాకుల సతీష్ కుమార్, క్లబ్ కార్యదర్శి శివకుమారి, అరుణ కుమారి అభినందనలు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌గా నిర్మల్ కుమార్

కమిషనర్‌గా నిర్మల్‌కుమార్

ప్రజాశక్తి - బాపట్ల

మునిసిపల్ నూతన కమిషనర్‌గా వి నిర్మల్ కుమార్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మంగళగిరి కార్పొరేషన్ కమిషనర్‌గా పని చేశానని తెలిపారు. బదిలీపై బాపట్ల కమిషనర్‌గా వచ్చినట్లు తెలిపారు. పట్టణాన్ని ఎంఎల్‌ఎ నరేంద్ర వర్మతో కలిసి మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రధానంగా పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించి క్లీన్ బాపట్లగా చేస్తానని అన్నారు. మున్సిపల్ డి శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది, పలువురు పుర ప్రముఖులు ఆయనకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం త్రాగునీటి చెరువును మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించారు. పట్టణంలో రైతు బజారు, గతంలో ఉన్న అన్న క్యాంటీన్ భవనాన్ని ఆయన సందర్శించారు.

సదరం ఏర్పాట్లు పరిశీలిస్తున్న మామిడిపాక హరిప్రసాదరావు

సదరం శిబిరానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి - పర్చూరు

నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగులందరూ సదరం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ మామిడిపాక హరిప్రసాదరావు కోరారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం సదరం శిబిరం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని అన్నారు.

జిపిఎస్ గజిట్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

గత వైసిపి ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేస్తానని దాని స్థానంలో తీసుకు వచ్చిన జిపిఎస్ విధానాన్ని అమలు చేస్తూ నేటి రాష్ట్ర ప్రభుత్వ గజిట్ విడుదల చేయడాన్ని యుటిఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జడ వినయ్ కుమార్, అడుగుల శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. జిపిఎస్ గెజిట్‌ను రద్దు చేయాలని పట్టణంలో ఉపాధ్యాయులు యుటిఎఫ్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటర్లో ఉపాధ్యాయులు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు మాట్లాడుతూ 2004 నుండి సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు పోరాటం చేస్తున్నా పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని వ్యతిరేకించాలని కోరారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం 54జిఓ, జిపిఎస్ గజిట్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. గజిట్ ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మచ్చా వెంకటేశ్వరరెడ్డి, మద్దాలసురేష్, తటవర్తి సుబ్బారావు, చక్రధర్, నన్నోరయ్య, శ్రీనివాసరావు, బాబూజీరెడ్డి, రవికాంత్ పాల్గొన్నారు.

జిఓ ప్రతులను దగ్ధం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి

ప్రజాశక్తి - అద్దంకి

విద్యుత్ వినియోగం పూర్తిస్థాయిలో పెరిగిందని, అందుకు తగ్గట్టుగా సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండి విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించాలని విద్యుత్ శాఖ ఈఈ ఎన్ మస్తాన్‌రావు అన్నారు. పట్టణంలోని గీతా మందిరంలో విద్యుత్ శాఖ డివిజన్ సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క సిబ్బంది పూర్తిస్థాయిలో క్రమ శిక్షణతో పనిచేయాలని అన్నారు. డిపార్ట్మెంట్‌కు, ప్రభుత్వ ఉద్దేశాలకు అనుగుణంగా వినియోగదారులకు మరింత చేరువుగా ఉండేందుకు కృషి చేయాలన్నారు. విద్యుత్తు అంతరాయాలను గణనీయంగా తగ్గించుటకు ఇబ్బందికి సూచనలు చేశారు. విద్యుత్ సిబ్బంది విద్యుత్తు లైన్లను తరచుగా పరిశీలించడం, మెరుగైన విద్యుత్తు సరఫరా వినియోగదారులకు చేరే విధంగా పనిచేయాలని అన్నారు. ఈపాటికే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు విద్యుత్ స్తంభాలు, లైన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఈఈ టి సత్యనారాయణ, మార్టూరు డిఈఈ ఎన్ సురేంద్రబాబు, డివిజన్ ఎఈలు, ఎఈఓలు కొండలు, సురేష్, శ్రీను, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఇఇ మస్తాన్‌రావు

ఎపిజిఇఒ నూతన కార్యవర్గం ఎంపిక

నూతనంగా ఎన్నికైన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

ప్రజాశక్తి- మార్టూరు రూరల్

ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మార్టూరు తాలూకా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఇండేలా సింగారెడ్డి, జిపి ఆంజనేయులు, కోశాధికారిగా మురళి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో శనివారం నిర్వహించిన ఎన్నికకు ఎపిజిఈఎ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె రోశయ్య, శ్రీనివాసరావు హాజరై నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. మార్టూరు క్లస్టర్ పరిధిలో యద్దనపూడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఎంపీహెచ్‌ఎగా పనిచేస్తున్న ఇండెలా సింగారెడ్డి అధ్యక్షుడిగా, ద్రోణాదుల పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న ఆంజనేయులు కార్యదర్శిగా, నాగరాజుపల్లి సచివాలయంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న మురళి కోశాధికారిగా, గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ భానుచంద్ర నాయుడు ఎంపికయ్యారు. యూనియన్ కార్యవర్గ సభ్యులుగా సుష్మ, శైలజ, తిరుమల, ప్రమీల, రమణమూర్తి ఎంపికయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నూతన కార్యవర్గం కృషి చేస్తుందని అధ్యక్షులు సింగారెడ్డి తెలిపారు.

అద్దంకి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎపిజిఎ తాలూకా నూతన కమిటీ ఎన్నిక స్థానిక కార్యాలయంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా నుండి ఇద్దరు పరిశీలకుల ఆధ్వర్యంలో తాలూకా ప్రెసిడెంట్‌గా ఆర్ అమర్నాథ్, సెక్రెటరీగా కె చెంచయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కె వెంకటకృష్ణ, ట్రెజరీగా జైపాల్‌తో పాటుగా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన ఎపిజిఎ కమిటీ సభ్యులు

ఆసరా వృద్ధాశ్రమానికి 'రావి' వితరణ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని వంకాయలపాడు ఆసరా వృద్ధుల ఆశ్రమంలో పర్చూరుకు చెందిన న్యాయవాది రావి సత్యనారాయణ వృద్ధుల ఆరోగ్య అవసరాల నిమిత్తం రూ.60వేల విలువ చేసే రెండు అక్సి మీటర్లను శనివారం అందచేశారు. వృదుల అవసరాల నిమిత్తం చిరంజీవి అధిరన్ పేరుతో రూ.10వేల నగదు అందచేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ వృద్ధుల సంరక్షణ బిడ్డలే కాదు, సమాజం కూడా తమ వంతు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు, ఆశ్రమ నిర్వాహకులు భవనం శ్రీనివాసరెడ్డి, భవనం జయలక్ష్మి పాల్గొన్నారు.

ఆక్సీమీటర్లు అందజేస్తున్న రావి సత్యనారాయణ

బస్సు ప్రమాదంపై అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి - పంగులూరు

మంత్రి రవికుమార్

బస్సు ప్రమాదం బాధితులకు సహాయక చర్యలు చేపట్టాలని, అవసరం అయితే బాధితులకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ప్రైవేటు వైద్యశాలలకు తరలించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో అధికారులు, తెలుగుదేశం నాయకులను అప్రమత్తం అయ్యారు. సంఘటన స్థలానికి వెళ్లారు. అద్దంకి నుండి చీరాల వెళుతున్న ఆర్టీసీ బస్సు శుక్రవారం రాత్రి సమయంలో తూర్పు తక్కెలపాడు, తూర్పు కొప్పెరపాడు గ్రామాల మధ్యంలో అదుపుతప్పి బోల్తా పడిన ఘటన పాఠకులకు తెలిసిందే. ఆ సమయంలో బస్సులో 19మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెంటనే బస్సు ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని అధికారులు, టిడిపి నాయకులకు సూచించారు. బాధితులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. బస్సు ప్రమాదానికి గల కారణాన్ని పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. విచారణ చేపట్టాలని కోరారు.

ఎఈఓల సంఘం జిల్లా నూతన కార్యవర్గం

ఎఇఒల సంఘం జిల్లా అధ్యక్షునిగా సురేష్‌గోపి

ప్రజాశక్తి - బాపట్ల

వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాపట్లకు చెందిన నర్రా సురేష్ గోపి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎఇఒల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి వేణుమాధవ్ తెలిపారు. పట్టణంలో ఎఈఓల సంఘం జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం నిర్వహించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిప్పల సుదర్శనరావు, కోశాధికారి కోట రాజ్యలక్ష్మి, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు . కార్యక్రమంలో ఎఇఒల సంఘం రాష్ట్ర కోశాధికారి షేక్ సుభాని, ప్రకాశం జిల్లా అధ్యక్షులు రమణయ్య, ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు సురేష్, ఎన్జీఓ సంఘం బాపట్ల యూనిట్ అధ్యక్షులు నాగేశ్వరావు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

మహిళలకు 'సహృదయ' సాయం

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నూతలపాడులోని ఆశ్రయ వృద్ధుల ఆశ్రమం ద్వారా గుర్తించబడిన 15మంది పేద మహిళలకు అమెరికా దేశానికి చెందిన సహృదయ ఫౌండేషన్ సంస్థ రూ.2వేల విలువైన 25కేజీల బియ్యం, వంట సరుకులు శనివారం అందచేశారు. అమెరికాలో స్థిరపడిన మనరాష్ట్రానికి చెందిన తాడివాక బిందు తన మిత్ర బృందంచే సామాజిక అవసరాలను గుర్తించి సహాయం అందిస్తున్న సహృదయ ఫౌండేషన్ రూ.25వేల ఆర్థిక సాయం చేశారు. ఆశ్రయ వృద్ధుల ఆశ్రమం నూతన భవనంలో పంపిణీ చేశారు. న్యాయవాది రావి సత్యనారాయణ, రోటరీ క్లబ్ అధ్యక్షులు తోకల కృష్ణ మోహన్, కార్యదర్శి కె ఆంజనేయులు, పంబి సదానందరెడ్డి, నాగబైరు శ్రీనివాసరావు, భవనం రాజగోపాలరెడ్డి, భవనం సాయి, ఆశ్రమ నిర్వాహకులు భవనం శ్రీనివాసరెడ్డి, భవనం జయలక్ష్మి, మేనేజర్ రామమోహనరావు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

విద్యార్థులకు పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-వేమూరు

మండలంలోని కోడిపరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు ఉచితంగా కార్తీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు నండూరి కార్తీక్ మాట్లాడుతూ దాతల సహకారంతో పాఠశాల విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా అవసరమైన పుస్తకాలను అందజేయడం జరిగిందన్నారు. అలాగే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యం ఏదో ఒక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు కార్తీక్ పేర్కొన్నారు. విద్యార్థులకు నోటు పుస్తకాలతో పాటు తదితర అవసరాలను అందజేయడానికి ముందు వచ్చిన దాతలకు ఆయన కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు శ్రీదేవి, కార్తీక్ ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

పత్తికి జీవం పోసిన వర్షం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

శుక్రవారం కురిసిన వర్షంతో వేసవి పత్తికి జీవం వచ్చింది. బీటీ పత్తి పైరుతో పాటు బత్తాయి, నిమ్మ తోటలకు కూడా ఈ వర్షం ఉపకరించింది. దీంతో వేసవిలో పత్తి పంటను సాగు చేసిన రైతులు ఊరట చెందారు. వ్యవసాయ బోర్లలో భూగర్భజలాలు అడుగంటి కొద్ది పాటి వస్తున్న నీటితో రైతులు నియోజకర్గంలో వేసవి పత్తి సాగు చేశారు. యర్రగొండపాలెం మండలంలో 800 ఎకరాలు, పుల్లలచెరువు మండలంలో 700 ఎకరాలు, త్రిపురాంతకం మండలంలో 850 ఎకరాలు, రైతులు వేసవి పత్తి సాగు చేశారు. కురిసిన వర్షంతో పత్తి పైరుకు 15 రోజులు పాటు నీటి తడులు పెట్టే బాధ తప్పిందన్నారు. బత్తాయి, నిమ్మ తోటల రైతులు కూడా ఊరట చెందారు.

పత్తి విత్తనాలు నాటుతున్న కూలీలు

పచ్చదనంతో కళకళలాడుతున్న పత్తి

త్రిపురాంతకం: త్రిపురాంతకం మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి పొలాలు బాగా పదునయ్యాయి. గత 15 రోజులు క్రితం వర్షాలు కురిసినప్పుడు 850 ఎకరాల్లో పత్తి విత్తనాలు నాటారు. అవి మొలకెత్తాయి. ఆ తర్వాత వర్షం కురవకపోవడంతో చాలా మొక్కలు చనిపోయాయి. అయితే శుక్రవారం కురిసిన వర్షానికి పొలాలు బాగా పదును కావడంతో రైతులంతా చనిపోయిన పత్తి మొక్కల స్థానంలో చావు విత్తనాలు నాటడంలో నిమగ్నమయ్యారు. ఎక్కువ సంఖ్యలో కూలీలు శనివారం పత్తి విత్తనాలు నాటే పనులలో ఉన్నారు. మరో రెండు గట్టి వర్షాలు కురిస్తే పత్తి పైరు ఏపుగా పెరుగనుందని త్రిపురాంతకంకు చెందిన కోటిరెడ్డి తెలిపారు. గత 15 రోజులు క్రితం నాటిన పత్తి పైరుకు పదును కావడంతో బలం ఎరువులు చల్లుతున్నామని తెలిపారు. ఈ ఏడాది వాతావరణం పత్తి పంటకు అనుకూలంగా ఉన్నట్లు కనిపిస్తుందని వెంకటేశ్వరరెడ్డి తెలిపాడు. మొక్కలు ఎండిపోతున్న తరుణంలో వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నిధుల విడుదల జీవో చూపుతున్న వీరభద్రాచారి

పంచాయతీలకు నిధుల విడుదలపై హర్షం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గ్రామ పంచాయతీలకు కేంద్రం విడుదల చేసిన రూ.250 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయటం పట్ల సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జి.వీరభద్రాచారి హర్షం వ్యక్తం చేశారు. శనివారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలా దారి మళ్లించకుండా నేరుగా పంచాయతీలకు, మండల పరిషత్, జిల్లా పరిషత్‌కు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మంత్రి పవన్‌కళ్యాణ్‌కు కతజ్ఞతలు తెలిపారు. వీటి ద్వారా రాష్ట్రంలో 12,918 గ్రామాలలో అభివద్ధి కార్యక్రమాలకు వీలవుతుందన్నారు. నిధుల కేటాయింపు, పంచాయతీల విషయంలో మంత్రి పవన్ కళ్యాణ్ చొరవ చెప్పుకోదగిన విధంగా ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు బి.శ్రీరామ మూర్తి ,ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్, ఉపాధ్యక్షులు మన్నం శ్రీనివాస్, బి.రాము యాదవ్, ఇంద్ర సీనారెడ్డి, రావిళ్ళ సుధాకర్, సిరిగిరి రమేష్ పాల్గొన్నారు.

ట్యాంకుల నిర్వహణ అధ్వానం

కుళాయిల వద్ద నెలకొన్న అపరిశుభ్రత

వ్యాధులు ప్రబలుతున్నా పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వర్షాకాలం వచ్చేసింది.. డయేరియా కేసులు నమోదవుతున్నాయి.. అయినా అధికారుల్లో చలనం రావడం లేదు. తాగునీటి పథకాల వద్ద పరిశుభ్రత అధ్వానంగా ఉన్నా వాటిని బాగు చేయించడం లేదు. పైపులైన్లు, వాల్వ్‌లు మురుగు నీటిలోనే ఉన్నాయి. ముఖ్యంగా యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల్లో పలుచోట్ల పైపులైన్లు పగిలి నీరు లీకేజీ అవుతోంది. నీరు కలుషితం అవుతుందని గ్రామస్తులు చెబుతున్నారు. కుళాయిల వద్ద అపరిశుభ్రత నెలకొని ఉంది. దీనికి తోడు మినీ ట్యాంకులు, ఓవర్ హెడ్ ట్యాంకులు పాచి పట్టి దుర్వాసన వస్తున్నాయి. మూడు మండలాల్లో కలిసి 50 ఓవర్ హెడ్ ట్యాంకులతో పాటు మరో 30 దాకా మినీ ట్యాంకులు ఉన్నాయి. వాటిని పట్టించుకున్న నాధుడే లేడు. ఏ ఒక్క ట్యాంకును కూడా శుభ్రం చేస్తున్న దాఖలాలు లేవు. దీంతో గ్రామాల్లో ప్రజలు వ్యాధుల బారినపడి ఇబ్బందులు పడుతున్నారు.

కనిపించని క్లోరినేషన్

మంచినీటి పథకాలను రోజూ క్లోరినేషన్ చేయించాలి. కానీ ఎక్కడా నిత్యం కోరినేషన్ చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. ప్రతి 15 రోజులకు ఓ సారి ఓవర్ హెడ్, మినీ ట్యాంకులను కడిగి శుభ్రం చేయాల్సి ఉన్నా వాటిని శుభ్రం చేయడం లేదు. ఏ తేదీన శుభ్రం చేసింది, మళ్లీ ఎప్పుడు బాగు చేయాలనే విషయాన్ని బోర్డుపై రాసి ఉంచాలి. కానీ ఎక్కడా బోర్డులు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు. చాలా గ్రామాల్లోనూ అధ్వానంగా మంచినీటి పథకాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తరచూ వాటిని బాగు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ట్యాంకులు శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటాం

మంచినీటి ట్యాంకుల వద్ద శుభ్రం చేయించాలని, కోరినేషన్ చేయాలని, వాటిని కడిగించాలని పంచాయితీ అధికారులకు సూచించాం. పగిలిపోయిన పైనులైన్లకు మరమ్మతులు చేయాలని సిబ్బందికి చెప్పాం. ఎక్కడ శుభ్రం చేయడం లేదో ప్రత్యక్షంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం.

శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, యర్రగొండపాలెం

కరపత్రం ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

16న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర మహాసభ

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నగర మహాసభ ఈనెల 16వతేదీన స్థానిక కాపు కళ్యాణ మండపంలో జరగనున్నట్లు సిఐటియు నాయకులు తెలిపారు. మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. మహాసభకు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. సభలో మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, నగర కార్యదర్శి టి మహేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కె సామ్రాజ్యం, జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, నగర అధ్యక్ష, కార్యదర్శులు కె గోపి, యు రత్నకుమారి, నాయకులు టి విజయ, ఎం శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

క్షౌరశాలల సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నూతనంగా ఎన్నికైన కమిటీ

ఒంగోలు పట్టణ నాయీబ్రాహ్మణ క్షౌరశాలల సంఘం నూతన కమిటీని శనివారం స్థానిక మల్లయ్య లింగం భవనంలో ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా కొణిజేటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఏల్చూరి వెంకటేశ్వర్లు, ట్రెజరర్‌గా భూసరపల్లి శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులుగా మాచవరపు అజయ్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కొణిజేటి నాగభూషణం, ఆళ్లగడప సాంబశివరావు, నిడమానూరి యలమందరావు, మాచవరపు వెంకటసుబ్బారావు, అన్నవరపు కోటేశ్వరరావు, కంచరగుండ్ల వెంకట్రావు, గుంటూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కాలువ ఆక్రమించి మట్టిపోసిన వైనం

పంట కాలువ అక్రమణ అడ్డగింత

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పట్టణంలో పొదిలి-దర్శి రోడ్డుకు ఆనుకొని ఉన్న సర్వే నం. 476-6 లో ఖాతా నం. 1115 లో తోట రమణయ్య తండ్రి పుల్లయ్యకు చెందిన 2.13 సెంట్లు భూమి ఉంది. ఇదే సర్వే నంబరులో ఖాతా నెంబర్ 3280 లో తోట మోహన్ రావు కు చెందిన భూమి 2.13 సెంట్లు ఉంది. అయితే తోట రమణయ్య అనే వ్యక్తి తను కొనుగోలు చేసిన భూమి ప్రక్కనే ఉన్న సర్వే నంబర్లు: 476-7లో 8సెంట్లు, 476-5 లో 6 సెంట్లు ప్రభుత్వ భూమి(పంట కాలువ) ఆక్రమించున్నారని స్థానిక రైతులు జిల్లా కలెక్టర్, స్థానిక తహసీల్దార్లకు ఫిర్యాదు చేశారు. రెవిన్యూ సిబ్బంది ఎంతకూ స్పందించకపోవడంతో ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తోట రమణయ్య ప్రభుత్వ భూమి ఆక్రమణలపై వచ్చిన ఆరోపణలపై మరోసారి చర్చ జరిగింది. ఈ విషయమై శనివారం అధికారులు భూమి వద్దకు వెళ్లి విచారణ జరిపారు. తోట రమణయ్య అనే వ్యక్తి 476-7లో 8 సెంట్లు, 476-5లో 6 సెంట్లు భూమి ప్రభుత్వ భూమి అని తెలియదని అది వారి భూమిలో భాగం అని అనుకొని చదును చేసుకున్నాను అని చెప్పినట్లు రెవిన్యూ అధికారులు ప్రకటించారు. ఇప్పుడు అది ప్రభుత్వ భూమి అని తెలిసినది కనుక ఇక ఆ భూమిలోకి తాను వెళ్ళను అని తెలిపినట్లు తహశీల్దార్ మహమ్మద్ జియా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రమణయ్య భూమికి హద్దులు చూపించి ఇక పై ప్రభుత్వ భూమిలోకి రాకూడదని సూచించారు.

ప్రజాసేవలోనే ఆనందం: బూచేపల్లి

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రజాసేవలో ఆనందం, తృప్తి ఉన్నాయని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. బూచేపల్లి వెంకాయమ్మ కుమారుడు, శివప్రసాదరెడ్డి సోదరుడు, ప్రముఖ సినీ హీరో దివంగత బూచేపల్లి కమలాకరరెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానిక బూచేపల్లి కల్యాణ మండపంలో బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ బి జవహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి ఏడాదిలా ఆనవాయితీగా ఈ ఏడాది కూడా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజాసేవ చేయడం మాకు దేవుడిచ్చిన వరమని అన్నారు. దివంగత మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి చూపిన సేవా మార్గంలోనే తామూ నడుస్తున్నామన్నారు. డాక్టర్ బి జవహర్ మాట్లాడుతూ బూచేపల్లి కుటుంబం సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమన్నారు. ముందుగా బూచేపల్లి కమలాకరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దాదాపు 3,000 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి గుంటూరు జిల్లా పెదకాకాని శంకర కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భారీ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బూచేపల్లి శివప్రసాదరెడ్డి సోదరి నర్రా ధనలక్ష్మి, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, మండల వైసిపి అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కె శేఖరరెడ్డి, వైసిపి నాయకులు చిన్నపురెడ్డి వెంకటరెడ్డి, చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, సిహెచ్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు భీమన వెంకటరావు, సుందరరామిరెడ్డి, మన్నం శ్రీధర్, సోమా శేషాద్రి, జి ఓబులరెడ్డి, జి చంద్ర, శంకర కంటి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మందులు పంపిణీ చేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాదరెడ్డి

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ బి జవహర్, చిత్రంలో బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మంత్రి దృష్టికి అగ్రిగోల్డ్ సమస్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ, టంగుటూరు ప్రాంతాల అగ్రి గోల్డ్ బాధితులు శనివారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామికి వినతిపత్రం అందజేశారు. అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యమంత్రితో మాట్లాడి తమను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి వి తిరుపతిరావు, జివి ప్రసాదరావు, చంద్ర, రమేష్, కె రామకృష్ణ, శ్రీనివాసులు, నాగేంద్ర, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత కౌన్సెలింగ్ నిర్వహించాలి

టీచర్స్ గిల్డ్ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న ఎయిడెడ్ ఉపాధ్యాయులకు శాశ్వత కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె వెంకట్రావు, సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రస్తుతం పనిచేస్తున్న 603 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులకు గాను 28 ఎయిడెడ్ పాఠశాలల్లో 102 మంది ఉపాధ్యాయులు విద్యార్థులు లేక కొంతమంది ఇతర పాఠశాలలలో పనిచేస్తున్నారన్నారు. కొంతమంది మండల విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు లేక ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేయటంలో జాప్యం చేస్తున్నారన్నారు. రోజుకు ఒక పాఠశాల చొప్పున ఇతర పాఠశాలల్లో కొంతమంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నార న్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి డి సుభద్ర ప్రభుత్వం సూచనల మేరకు ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా తయారు చేసి శాశ్వతంగా ప్రభుత్వ పాఠశాలలకు కౌన్సెలింగ్ నిర్వహించి సర్దుబాటు చేయాలన్నారు. ఎయిడెడ్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలోకి విలీనమైన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు అర్హులైన వారికి పదోన్నతి సౌకర్యం కల్పించాలన్నారు. ఆస్తులతో సహా ప్రభుత్వానికి సరెండర్ చేసిన పాఠశాలలకు విధి విధానాలు రూపొందించాలని వారు కోరారు.

పాస్టర్ సుబ్బయ్యను సన్మానిస్తున్న గ్రామస్తులు

పాస్టర్ సుబ్బయ్యకు సన్మానం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన పాస్టరు తెలగతోటి సుబ్బయ్య 70వ జన్మదిన వేడుకలు శివ బైక్ మెకానిక్ ఆధ్వర్యంలో శనివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి జనదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్ ఫోన్‌లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుబ్బయ్య పాస్టరు గాను, కార్పెంటర్ గాను పనిచేసి గ్రామంలో మంచి గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమంలో కనగాల శ్రీను, తెలగతోటి జాన్సన్, కోంద్రు ఆశ్వీరాదం, మదన్ కుమార్, మసిముక్కు భాస్కరరావు, తెలగతోటి అచ్చయ్య, పిన్నక శ్రీకాంత్, పెంట్యాల

టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న నిర్వహణాధికారి శ్రీనివాసరావు

నిర్ణీత తేదీలలో పొగాకు ముక్క, సూర తేవాలి

వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో పొగాకు ముక్క, సూర తెలుపబడిన తేదీలలో తీసుకురావాలని పొగాకు వేలం కేంద్ర నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 16వ తేదీన చిరికూరపాడు, పంగులూరివారిపాలెం, కమ్మవారిపాలెం, కట్టుబడివారిపాలెం, 18వ తేదీ గొర్లమిట్ట, మల్లవరప్పాడు, మట్టిపాడు, శివపురం, ఆలకూరపాడు, అనంతవరం, జయవరం, పాలేటిపాడు, రావివారిపాలెం, 19వ తేదీ పొందూరు, జమ్ములపాలెం, తూమాడు, 20వ తేదీ కె ఉప్పలపాడు, కారుమంచి గ్రామాల రైతులు వేలం కేంద్రంలో పొగాకు ముక్క, సూర వేలం కేంద్రంలోనే అమ్మకం చేసుకోవచ్చునని తెలిపారు. పొగాకు ముక్క, సూర పొగాకు బోర్డు ఇచ్చిన బేళ్లను పట్టాలతో బేల్ కట్టాలని తెలిపారు. తూకం 150 కేజీలకు మించరాదని, 25 కేజీలకు తగ్గకూడదని అన్నారు. రెగ్యులర్ అమ్మకపు కోటాలో కలవదని, ఇది పూర్తిగా అదనపు కోటాగా పరిగణించాలని అన్నారు. రైతుల వద్ద ఉన్న పొగాకు సూరను ఒక బ్యారన్‌కు 5 క్వింటాళ్ల చొప్పున అమ్ముకొనవచ్చునని తెలిపారు. రైతులందరూ పొగాకు బేళ్లలో అన్య పదార్థాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పొగాకు బేళ్లలో న్యూస్ పేపరు వాడరాదని సూచించారు.

నాణ్యమైన బేళ్లు తీసుకురావాలి

రైతులు అన్య పదార్థాలు లేకుండా, నాణ్యమైన పొగాకు బేళ్లను తీసుకొనివస్తే అత్యధిక ధరలు పొందవచ్చునని పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. మల్లవరప్పాడు, శివపురం, గొర్లమిట్ట, మట్టిపాడు, కమ్మవారిపాలెం, కట్టుబడివారిపాలెం, కె ఉప్పలపాడు, కారుమంచి గ్రామాలకు చెందిన రైతులు 946 బేళ్లను బుధవారం అమ్మకానికి తెచ్చారు. అందులో 824 బేళ అమ్ముడుపోయాయి. వివిధ కారణాల చేత 122 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.365, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర కిలో 301-99 పైసలు పలికింది.

ముగిసిన పొగాకు వేలం

టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలోని 2023-24 సీజనుకు 96 రోజులలో అమ్మకం ముగిసిందని వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు శనివారం తెలిపారు. 2023-24 సంవత్సరానికి వేలం విక్రయాలలో 2,869 మంది రైతులు పాల్గొన్నారు. వేలం విక్రయాల్లో 42 కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు. అనుమతించిన పొగాకు 10 మిలియన్ కేజీలు పరిమాణంలో 9.91 మిలియన్ కేజీలు అమ్మకం జరిగిందన్నారు. మేలిమి రకం సగటు ధర రూ.313.60 పైసలు, మధ్యరకం సగటు ధర రూ.264-54, తక్కువ రకం సగటు ధర రూ.239-18, వేలం సగటు ధర రూ.262-17 పైసలు పలికిందన్నారు. పొగాకు రైతుల దగ్గర మిగిలిన పొగాకు అమ్ముకోవడానికి భారత ప్రభుత్వం అనుమతి జారీ చేసిన తరువాత అమ్మకం జరుగుతుందని శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 16వ తేదీ మంగళవారం నుంచి పొగాకు సూర, ముక్క అమ్మకం జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలని కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడ నెలకొని ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆసుపత్రిలోని మురుగునీరు బయటకు వెళ్లేందుకు వీలులేక ఆసుపత్రి ప్రాంగణంలోనే నిల్వ ఉన్నట్టు ఆయన గమనించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే డ్రైనేజీ సరిచేసి ఆసుపత్రి ప్రాంగణంలోని మురుగునీరు బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చూసుకోవాలని ఛైర్మన్ అన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి అందరూ సహకరించాలని, దాతలు ముందుకు వచ్చి ఆసుపత్రి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. స్థానిక శాసనసభ్యుల సహకారంతో త్వరలో 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అయ్యే విధంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు.

పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ గఫార్

కొనకనమిట్లలో కల్తీ పెట్రోలు!

బెంబేలెత్తుతున్న వాహనదారులు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల కేంద్రం కొనకనమిట్ల హెచ్‌పి పెట్రోల్ బంకులో కల్తీ పెట్రోల్ విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గతవారం రోజుల నుంచి వాహనదారులకు కల్తీ పెట్రోల్ విక్రయిస్తుండటంతో వాహనాలు దెబ్బతింటున్నాయి. బైకు మెకానికుల దగ్గరకు వెళ్లి చూపించటంతో పెట్రోల్‌లో కల్తీ కారణంగా వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని వారు తెలుపుతున్నారు. దీంతో వాహన దారులకు అనుమానం వచ్చి వాటర్ బాటిల్‌లో పెట్రోలు పోయించుకోవడంతో అసలు విషయం బయటపడింది. ఇదేమిటని వాహనదారులు పెట్రోలు యజమానులను ప్రశ్నిస్తే కల్తీ ఏమీ లేదని వారు సమాధానం చెప్పారని వాహనదారులు అంటున్నారు. శుక్రవారం గొంగటి కరుణయ్య వాటర్ బాటిల్‌లో పెట్రోల్ పోయించుకోవడంతో అసలు విషయం బయటపడింది. కల్తీ ఏమిటని ఈ పెట్రోల్‌ను వాడటం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయని పెట్రోల్ మేనేజర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ విషయాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కరుణయ్య శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఏఎస్‌ఐ హెచ్‌పి పెట్రోల్ మేనేజర్‌ను స్టేషన్‌కు పిలిపించి పెట్రోల్ ఇలా ఉంది ఏమిటని ప్రశ్నించగా తమకు పైనుంచి ఇలాగే వచ్చిందని, ముడిసరుకు కలవకపోవడం వల్ల తేడాగా ఉందని సమాధానం చెప్పారు. మూడు రోజుల క్రితం ఎదుర్రాళ్లపాడు గ్రామానికి చెందిన పందీటి అభిషేకం మాట్లాడుతూ తాను పోయించుకున్నప్పుడు కూడా పెట్రోలు ఇలాగే తేడాగా ఉందని 'ప్రజాశక్తి'కి తెలిపారు. పెట్రోల్ పోయించుకోవడం వల్ల దెబ్బతిన్న కరుణయ్య వాహన మరమ్మతు ఖర్చులు, పెట్రోలు బిల్లు చెల్లించారని బాధితులు కరుణయ్య, పత్రా అభిషేకం, సునీల్, బాబు, సంతోష్ తెలిపారు. తక్షణమే పెట్రోల్ బంకులను ఉన్నతాధికారులు తనిఖీ చేసి కల్తీ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

కల్తీ పెట్రోల్‌ను చూపిస్తున్న కరుణయ్య

సాగు విధానం మారితేనే అధిక దిగుబడులు

- పెట్టుబడి ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుంది
- వెద సాగుతో అధిక దిగుబడులు
- ఆధునిక పద్ధతులతో వరిసాగు చేస్తున్న రైతులు

ప్రజాశక్తి - రేపల్లె

వర్షాలు సరైన సమయంలో కురవడం లేదు. దీంతో ప్రాజెక్టుల్లో నీళ్ల లేక కాలువల్లో సాగునీరు ఆలస్యంగా విడుదల చేస్తున్నారు. దీనివల్ల వరి నారు మడులు పోసుకోవడం, నాట్లు వేయడం కూడా ఆలస్య మవుతుంది. అదును దాటి సాగు చేయడం వల్ల దిగుబడులు గణనీయంగా తగ్గుతున్నాయి. చెరువులు, కాలువలు, కింద పండించే పంటలు కాలక్రమేణా బోర్లు, భూగర్భ జలాలపై ఆధారపడి వ్యవసాయం చేసే పరిస్థితి వచ్చింది. ఈ క్రమంలో భూగర్భ జలాలు కూడా అడుగంటు తున్నాయి. నీటి కొరతకు తో ఉ కూలీల కొరత సమస్యలతో రైతాంగం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ క్రమంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులు మార్చుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. నేరుగా విత్తే వరి సాగు పద్ధతి లాభదాయకంగా ఉంటుందని చెబుతున్నారు. ఆధునిక విధానాలతో రైతులు తక్కువ సమయం, తక్కువ పెట్టుబడితో వరి సాగు చేసుకుంటున్నారు. వెద జల్లడం, విత్తుకోవడం వలన పెట్టుబడితో పాటు సమయం ఆదా అవుతుందని రైతులు చెబుతున్నారు. దిగుబడులు కూడా పెరుగుతాయని అంటున్నారు. వరి సాగులో సాంప్రదాయ పద్ధతుల వల్ల ఎకరాకు రూ.8 నుండి రూ.10 వేలు ఖర్చు అవుతుంది. ఈ పెట్టుబడి ఖర్చు తగ్గించుకునే పద్ధతులు అనుసరిస్తున్నారు. రానున్న తరాలు వరి నాట్లు వేసే అవకాశాలు లేవు. అందుకే వ్యవసాయం చేసే విధానాలు మారితేనే సమయం పెట్టుబడి ఆదా అవుతుంది. ఆధునిక పద్ధతుల్లో వరి సాగుతో కూలీల సమస్య, అధిక

దుక్కి దున్ని వరి సాగుకు సిద్ధం చేస్తున్న రైతులు

పెట్టుబడితో పాటు విలువైన సమయం కూడా ఆదా అవుతుంది. వెద జల్లే పద్ధతి వల్ల ఎకరాకు 1 నుండి 2 క్వింటాళ్ల దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉంది. వర్షా కాలంలో పది రోజులు, యాసంగిలో 10 రోజుల సమయం కలిసి రావడం వల్ల యాసంగి పంటను వడగండ్ల వాన, ఇతర గాలి వానల నుండి కాపాడుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ముందస్తుగా సీజన్ చేసుకోవడంతో ప్రకృతి విపత్తును ఎదుర్కొనగలుగుతుంది. ప్రకృతిని ఎలాగూ ఆపలేం కాబట్టి ఆధునిక పద్ధతులను అవలంభిచడమే మంచిది. సాంప్రదాయ పద్ధతిలో నారుమళ్లు పోసి నాట్లు వేయడానికి బదులు వెద సాగుపై తీరప్రాంత రైతులు ఆసక్తి చూపుతున్నారు. మండలంలోని గ్రామాల్లో వెద సాగు పద్ధతిపై రైతులకు అధికారులు సూచనలు ఇస్తున్నారు. చాలా కాలం నుండి ఈ సాగు పద్ధతి ఆచరణలో ఉందని, ఇటీవలి సంవత్సరాల్లో ఎక్కువ మంది రైతులు పొడిగా ఉండే ప్రత్యక్ష సాగుకు ఆసక్తి చూపిస్తున్నారు. వెద విధానపు వరిసాగులో ఎలాంటి ప్రత్యేక భూ తయారీ విధానం (దమ్ము చేయడం) లేకుండా, పొడిగా ఉండే భూమి దున్ని విత్తనాలు ఒకే సమయంలో వెదబెడుతున్నారు. దీని వలన విత్తనాలు వరసల్లో ఒకే లోతులో నాట బడతాయి. వరసల మధ్య ఒకేరీతిగా ఖాళీ ఉంటుంది. ఇది మొక్క ఎదుగుదలకు మంచి అవకాశాన్ని ఇస్తుంది. అయితే సంప్రదాయ పద్ధతిలో ఎకరానికి 25 నుంచి 30 కిలోల విత్తనాలు అవసరం. వెదవిధానంలో 13 నుంచి 15 కిలోల విత్తనాలు సరిపోతాయి. విత్తనాలు రెండు లేక మూడు రోజులు నాన బెట్టి తర్వాత కూలీల ద్వార కానీ లేదా యంత్రాలు యోగించడం ద్వారా ఒక నెల సమయం ఆదా చేయబడుతుంది. వరినాట్లపై పెట్టుబడి పెట్టిన మొత్తం కూడా ఆదా చేయబడుతుంది. ఎందుకంటే పొడి ప్రత్యక్ష సాగులో కార్మికుల ఆవశ్యకత తక్కువగా ఉంటుంది. సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే విత్తనం ఆవశ్యకత 50శాతం కంటే ఎక్కువ, నీటి ఆవశ్యకత గణనీయంగా తగ్గిస్తుంది. పంట ఖర్చు తగ్గించడమే కాకుండా ఇది సంప్రదాయ చిత్తడి నేల వరికంటే మెరుగైన దిగుబడిని ఇవ్వడం వలన వరి సాగులో పొడి నెలలో నేరుగా విత్తడానికి ఎక్కువ మంది రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ పద్ధతిని తీరప్రాంత అన్నదాతలు ఎక్కువగా అవలంబిస్తున్నారు. వరి మొక్కలు సక్రమంగా వరసలో ఉండటంవల్ల 10నుండి 15 శాతం వరకు దిగుబడి పెరుగుతుంది. ఈ పద్ధతి అనుసరించటం వల్ల వేసవిలో అపరాల సాగు సకాలంలో చేసుకోవడానికి అనువుగా ఉంటుంది.

వరి సాగు విధానం చీడ పీడల యాజమాన్యం

వేసవిలో దుక్కులను లోతుగా వేసుకోవాలి. నేలకు అనువైన రకాన్ని ఎంపిక చేసుకోవాలి. (సుడిదోమ, ఉల్లికోడు, అగ్గితెగులు) లాంటి చీడ పీడలను తట్టుకునే రకాలను ఎంపిక చేసుకోవాలి. పురుగు మదులపై ఆధారపడి సేద్యం చెయ్యరాదు. ముందస్తు ఎంపిక ముఖ్యం. నాటు వెయ్యడం ఆలస్యం కాకుండా చూసుకోవాలి. సుడి దోమ ఆశించిన ప్రాంతాల్లో కాలి బాటలు వెయ్యడం తప్పనిసరి.

విద్యార్థినికి చెక్కును అందజేస్తున్న సేవా సమితి సభ్యులు

విద్యార్థిని చదువుకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలులోని 1987 – 88లో 10వ తరగతి బ్యాచ్‌కి చెందిన మైత్రి విద్యా సేవా సమితి ఆధ్వర్యంలో గత ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత చదువుతులకు వెళుతున్న విద్యార్థినికి రూ.36వేల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో శుక్రవారం అందజేశారు. విశ్రాంత ఉపాధ్యాయులు మద్ద లీలా మోహనరావు చేతుల మీదగా చెక్కును అందించారు. అదే బ్యాచ్‌కి చెందిన సహ విద్యార్థుని గాలంకి విజయవర్ధని కుమార్తె విక్టోరియా ఇంటర్మీడియట్ చదువుల కొరకు ఈ చెక్కు అందజేసినట్లు విద్యా సమితి జాయింట్ సెక్రెటరీ పివి రమణారావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద మైత్రి సేవా సమితి ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయ పరిపాలనాధికారి జలజ, స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్ఐ కె శ్రీనివాసరావు, పిఎం రావు ఉన్నత పాఠశాల సమీపంలో సమితి సభ్యులచే మొక్కలు నాటినట్లు తెలిపారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు ఉషారాణి, శ్రీనివాసు, దేవాజీ, రమణ, విజయ సారథి, సురేంద్ర, సుబ్బారావు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం

- ముంతవారి సెంటర్లో ఊడిన ఆర్టీసీ బస్సు టైరు
- ప్రయాణికులు అందరూ సురక్షితం
- ఘటనను పరిశీలించిన డిఎం శ్యామల

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు టైరు ఊడిపోవడంతో బస్సు ఒక్కసారిగా ఒరిగిపోయింది. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే బస్సును నిలిపేశారు. ప్రయాణికులను సురక్షితంగా కిందకు దించారు. ఇంకొల్లు నుంచి చీరాల డిపోకు వస్తున్న ఆర్టీసీ బస్సు చీరాల పట్టణంలోని ముంతావారి సెంటర్‌కు చేరుకోగానే పెద్ద శబ్దం వచ్చి బస్సు ముందు చక్రం టైర్ ఊడిపోయింది. దీంతో ప్రయాణికులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. అయితే ఎలాంటి ప్రమాదం జరుగకక పోవటంతో ప్రయాణికులు అంతా ఊపిరి పీల్చుకున్నారు. బస్సులో ఉన్న 15మంది ప్రయాణికులను మరో బస్సు ద్వారా బస్టాండుకు తరలించారు. ఘటన స్థలం వద్దకు డిపో మేనేజర్ శ్యామలకుమారి చేరుకొని డ్రైవర్ నుంచి వివరాలు సేకరించారు. చక్రంలోని ఇనప మట్ ఊడిపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని డిఎం శ్యామల తెలిపారు. వెళు తున్న బస్సు నుంచి ఒకసారిగా టైరు ఊడిపోవడంతో అటు ప్రయాణికులతో పాటు రోడ్డుపై ఉన్న ప్రజలు భయందోళన చెందారు.

బస్సును పరిశీలిస్తున్న ఆర్టీసీ డీఎం శ్యామల
టైరు ఊడిపోయిన ఆర్టీసీ బస్సు చక్రం డిస్క్ (ఇన్‌సెట్‌లో)

సమావేశంలో మాట్లాడుతున్న వీరవల్లి శివరామకృష్ణ

జగన్ పాలనలో అందని ఇసుక

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఉచిత ఇసుక విధానం ప్రతి పేదవాడి ఇంట పండుగేనని టిడిపి మండల నాయకులు వీరవల్లి శివరామకృష్ణ అన్నారు. తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఉచిత ఇసుక విధానం భవన నిర్మాణ కార్మికులకు వరమని అన్నారు. ఉచిత ఇసుక విధానంతో నిర్మాణ రంగం ఊపందుకుని రాష్ట్రంలో అభివృద్ధి పనులు పెరుగుతాయని అన్నారు. గత జిఒలను రద్దు చేస్తూ ఇసుక విధానాల్లో మార్పునకు సిఎం చంద్రబాబు చర్యలు తీసుకున్నారని అన్నారు. కొల్లూరు మండలం జువ్వలపాలెంలో ఒక టన్ను ఇసుక కేవలం రూ.197లకే ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కలిసి ప్రజలకు మంచి పాలన అందిస్తారని చెప్పారు. ప్రజల మన్ననలు పొందేలా ప్రభుత్వం పాలన సాగిస్తుందని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి కవితల పోటీలకు ఆహ్వానం

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్ర స్థాయి కవితల పోటీలు నిర్వహించనున్నట్లు సాహితీ భారతీయ అధ్యక్షులు రావూరి నరసింహవర్మ విలేకరులకు శనివారం తెలిపారు. కవితలకు ఇతివృత్తం ఏదైనా అరటావు మించకుండా కవితలు, హామీ పత్రంతో జతపరిచి పంపాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలో ఎంపికైన కవితలకు ప్రత్యేక బహుమతులు ఉంటాయని తెలిపారు. కవితల విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. తమ కవితలను ఆదం షఫీ, రచయిత, సాహితీ భారతి కోశాధికారి, జమేదారుపేట, బాపట్ల 522101,అనే చిరునామాకు పంపాలని కోరారు.

హేతువాద వార్షిక మహాసభలో గుమ్మా వీరన్న

మానవవాద ఉద్యమం నేటి తరానికి అవసరం

ప్రజాశక్తి - బాపట్ల

మూఢ విశ్వాసాలతో సతమతం అవుతున్న ప్రజలకు శాస్త్రీయ దృక్పథం పట్ల అవగాహన కల్పించేందుకు హేతు వాద మానవ వాద ఉద్యమం నేటి తరానికి అవసరమని హైదరాబాద్‌కు చెందిన విశ్రాంతి ప్రొఫెసర్ జె లక్ష్మారెడ్డి అన్నారు. స్థానిక ఎన్జీఒ హోంలో శనివారం ప్రారంభమైన భారత హేతువాద సంఘ 93వ వార్షిక మహాసభకు ఆయన హాజరయ్యారు. సభకు భారత హేతువాద సంఘ ఉపాధ్యక్షులు డాక్టర్ గుమ్మా వీరన్న అధ్యక్షత వహించారు. సభలో భారత హేతువాద సంఘం 11వ ఆంగ్ల బులిటిన్ ఆవిష్కరించిన జె లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలను మూఢ నమ్మకాల నుండి ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దా ల్సిన ఆవశ్యకతను గుర్తించాలని అన్నారు. సంఘ సహాయ కార్యదర్శి సింహాద్రి యల్లమందారెడ్డి మాట్లాడుతూ కుల, మత రాజకీయాలతో ప్రజాస్వామ్యం పతనం అవుతున్నదని అన్నారు. సంఘ వైస్ ఛైర్మన్ శ్రీని పట్టతానం (కేరళ) మాట్లాడుతూ మత విశ్వాసాలను ప్రభుత్వాలు పెంచి పోషించడం సెక్యులరిజం కాదన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ సెక్యులరిజంను అమలు చేయాలని అన్నారు. కేరళ హేతువాద సంఘం నాయకులు కెపి జార్జ్ మాట్లాడు తూ కుల, మతాలు, రాజకీయాలు కలవడం వలన ఫాసిజం, నియంతృత్వం అమలవుతుందని అన్నారు. కుల, మతాల వల్ల ప్రజాస్వామ్యం పతనం అవుతోందని కేరళ హేతువాద సంఘ ఉపాధ్యక్షులు కెఎం సదానందన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేడూరి రచన భావ విప్లవం గ్రంధాన్ని డి రాజశేఖర్ ఆవిష్కరించి సమీక్ష చేశారు. సభలో మేడూరి సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి, భారత హేతువాద సంఘ సహాయ కార్యదర్శి కిషోర్ బాచిన, హేతువాద సంఘం జిల్లా అధ్యక్షులు కరణం రవీంద్రబాబు, షేక్ బాబు (ఇంకొల్లు) హేతువాద సంఘం నాయకులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బట్టిప్రోలు

వైసిపి అల్లరి మూకల దాడిలో సెలూన్ దుకాణం దగ్ధమై ఉపాధి కోల్పోయిన టిడిపి కార్యకర్త పులివర్తి శ్యాంసుందర్‌కు టిడిపి, జనసేన నాయకులు ఆర్థిక సహాయం శనివారం అందజేశారు. పాంచాలవరంకు చెందిన బాధితుడు శ్యాంసుందర్ అమృతలూరులో సెలూన్ షాపు నడుపుకుంటున్నాడు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు వైసిపి అల్లరి మూకలు పెట్రోల్ పోసి సెలూన్‌షాపు దగ్ధం చేశారు. నష్టపోయిన బాధితునికి టిడిపి జిల్లా నేత గొట్టిపాటి భాను గంగాధర్ మిత్రమండలి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు గొట్టిపాటి భానుగంగాధర్ మాట్లాడారు. ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక టిడిపి కార్యకర్తలపై వైసిపి దాడులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్లలో వైసిపి అరాచకాలకు పాల్పడిందని అన్నారు. వైసిపి అరాచక పాలనకు ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. ఓటమికి కారణాలు వెతుకోకుండా టిడిపి కార్యకర్తలపై దాడులకు పాల్పడటం చూస్తే వైసిపి తీరు మారలేదని అన్నారు. ఇప్పటికైనా వైసిపి నేతలు పద్ధతి మార్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అమృతలూరు మండల టిడిపి, జనసేన నాయకులు ఉన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న టిడిపి, జనసేన నాయకులు

తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వర్షాకాలంలో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి కోరారు. తీర ప్రాంతాలలో ఇటీవల పర్యాటకులు మత్స్యవాత పడిన నేపథ్యంలో కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నగంజాం మండలం, మోటుపల్లి గ్రామం రుద్రమంబాపురం, నిరీక్షణగిరి, వేటపాలెం మండలం కటారివారిపాలెం గ్రామం, చీరాల మండలం చీరాల బీచ్, బాపట్ల మండలం సూర్యలంక బీచ్‌లలో జిల్లా కలెక్టర్ విస్తతంగా పర్యటించారు. సముద్రంలోకి వెళ్లే మత్స్యకారులు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ చెప్పారు. బీచ్‌లలో భద్రత మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు. సముద్రంపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులతో మాట్లాడారు. వారి జీవన శైలి, మత్స్య వేటలో ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేటకు అవసరమైన బోట్లు, ఇతర పరికరాలపై ఆరా తీశారు. మత్స్యకారుల జీవన స్థితిగతులు, గ్రామంలో మౌలిక సదుపాయాలపై వివరాల అడిగి తెలుసుకున్నారు. వేట సమయంలో వలలు వేసినప్పుడు చెన్నై రాష్ట్రానికి చెందిన బోట్లు అక్రమంగా చొరబడి వలలు తెంపుకుని వెళ తున్నాయని, దీంతో తీవ్రంగా నష్టపోతున్నామని మత్స్యకారులు ఆయనకు వివరించారు. కొన్ని సందర్భాలలో వేటకు వెళితే వచ్చే చేపలు, రొయ్యలతో భోజనానికి కూడా చాలడం లేదని తెలిపారు. మోటుపల్లి రుద్రమంబాపురంలోని వీరభద్రాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రాచీన కాలంనాటి వీరభద్రాలయంలో పూజలు చేశారు. పురావస్తుశాఖ అధికారులు భద్రపరిచిన శిలాఫలకాలను పరిశీలించారు. తదుపరి ఆ గ్రామంలో మత్స్యకారులతో కలెక్టర్ మాట్లాడారు. పిల్లలకు పాఠశాల లేదని, తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్ దష్టికి తెచ్చారు. విద్యుత్ స్తంభాల నిర్మాణ సమయంలో పైపులైన్లు దెబ్బతిని తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని ఫిర్యాదు చేశారు. తుపాను షెల్టర్ లేదని, ఒకటి నుంచి ఐదు తరగతుల వరకు పాఠశాల లేక ఇబ్బందులు పడుతున్నామని మత్స్యకారులైన రాణమ్మ, విజయలు కలెక్టర్‌కు వివరించారు. ఆయన వెంట చీరాల ఆర్‌డిఒ సూర్యనారాయణరెడ్డి, బాపట్ల ఆర్‌డిఒ జి.రవీందర్, తహశీల్దార్లు ఉన్నారు.

టిడిపిలోకి వైసిపి కార్పొరేటర్ చంద్రశేఖర్

ప్రజాశక్తి-ఒంగోలు

నగరంలోని 40వ డివిజన్ పేర్నమిట్ట ప్రాంతానికి చెందిన వైసిపి కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్ తెలుగుదేశం పార్టీలో చేరారు. శనివారం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సమక్షంలో ఆయన టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దామచర్ల జనార్ధన్ చంద్రశేఖర్‌కు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వేమూరి మాల్యాద్రి పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న దామచర్ల

ఆక్రమిత ప్రాంతం పరిశీలన

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణ పరిధిలోని జాతీయ రహదారి 565 ఆనుకుని 'వై' జంక్షన్ సమీపంలోని మార్కాపురం చెరువు అలుగు ఆక్రమణకు గురైంది. దీనిపై ప్రజాశక్తి దినపత్రికలో 'అలుగు ఆక్రమణ' శీర్షికతో శుక్రవారం కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా స్పందించారు. ఆక్రమిత ప్రాంతాన్ని పరిశీలించారు. ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. మరోసారి ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజాశక్తి కథనానికి స్పందన

ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చర్యలు

- ఇన్‌ఛార్జి డిఎంహెచ్‌ఒ డాక్టర్ పి.సురేష్‌కుమార్ - పట్టణ ఆరోగ్య కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

కొత్త రిఫ్రిజిరేటర్‌ను వెంటనే వాడుకలోనికి తీసుకుని వచ్చే విధంగా చర్యలు చేపట్టాలి, ఇలాంటి ఘటనలు మరలా పునరావతం అయితే కఠినచర్యలు తప్పవని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి.శ్రావణ్ తేజను వైద్య,ఆరోగ్య శాఖాధికారులు హెచ్చరించారు. 'టీకాల కోసం తిప్పలు' శీర్షికన ప్రజాశక్తి దినపత్రికలో శనివారం ప్రచురితమైన కథనానికి ఇన్‌ఛార్జి జిల్లా వైద్యాధికారి డాక్టర్ పి.సురేష్‌కుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పద్మావతి స్పందించారు. మార్కాపురం పట్టణంలోని ఊప కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అందించే వ్యాక్సినేషన్‌ల గురించి ఆరా తీసి వాటికి సంబంధించిన పలు దస్త్రాలను పరిశీలించారు. పుర ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వాడుకలోకి తీసుకొచ్చిందన్నారు. దీనికి అనుగుణంగా వైద్యాధికారులు, సిబ్బంది కషి చేయాలన్నారు. జిల్లా వైద్యాధికారుల వెంట మార్కాపురం డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ బి.పద్మావతి, వైద్య, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

ప్రజాశక్తి కథనానికి స్పందన



ఆరోగ్య కేంద్రంలో పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి డిఎంహెచ్‌ఒ

కార్మికుల హక్కులు హరించే లేబర్ కోడ్స్

బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా డిమాండ్స్‌డే సందర్భంగా సిఐటియు కేంద్రకమిటీ పిలుపు మేరకు అన్ని మండల కేంద్రాల్లో ధర్నా, ర్యాలీలు నిర్వహించారు. కేంద్రం గతంలో ఉన్న 44 రకాల లేబర్ చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చింది. గతంలో ఏడుగురు కార్మికులు ఒకచోట పనిచేస్తూ ఉంటే వారు యూనియన్ ఏర్పాటు చేసుకొని కార్మిక సమస్యలను యాజమాన్యానికి తెలియజేసి వాళ్ల సమస్యల పరిష్కారానికి యూనియన్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉండేది. కొత్తగా బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన లేబర్ కోడ్స్ ద్వారా కనీసం వంద మంది కార్మికులు ఉంటేనే యూనియన్ ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంది. ఇలా ప్రభుత్వాలు చట్టాలు మారుస్తూ ఉంటే చిన్న, సన్నకారు పరిశ్రమల్లో పనిచేసే 10 నుండి 90 మంది కార్మికుల ఉన్న కర్మాగారాలలో పనిచేస్తున్న కార్మికులకు యూనియన్ పెట్టుకునే అవకాశం లేకుండా పోయింది. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులకు హక్కులు సాధించుకొనే అవకాశం ఉండదు. బిజెపి ప్రభుత్వం యాజమాన్యాలకు తొత్తుగా వ్యవహరిస్తూ తెచ్చిన లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేల చొప్పున చెల్లించాలని, స్కీమ్ వర్కర్స్‌పై రాజకీయ వేధింపులు ఆపాలని కోరుతూ జరిగిన డిమాండ్స్ డే కార్యక్రమంలో కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లా పోలీసులు దొంగిలించబడిన మొబైల్‌లను రికార్డు స్థాయిలో రికవరీ చేశారు. వారం రోజుల వ్యవధిలో సుమారు రూ.50 లక్షల విలువైన 361 సెల్ ఫోన్ లను నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. సెల్ ఫోన్ చోరీలకు పాల్పడిన వ్యక్తులను అరెస్ట్ చేశారు. సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడే ప్రొఫెషనల్ గ్యాంగ్‌లను పట్టుకోవడానికి పోలీసు అధికారులు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించి ఎనిమిది ప్రత్యేక బందాలను నియమించారు. ఈ బందాలు దర్యాప్తు చేపట్టి 361 దొంగిలించబడిన మొబైల్‌లను గుర్తించారు. ఈ మేరకు ఇద్దరు మొబైల్ దొంగతనాలకు పాల్పడే నేరస్తులను, వాటిని కొనే ఐదు మొబైల్ షాప్ యజమానులను అరెస్టు చేశారు. అధునాతన సాంకేతికత పరిజ్ఞానం, ఇతర ఆధారాలను ఉపయోగించి దొంగిలించబడిన మొబైల్‌లను సేకరించటం జరిగింది. నూతన ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ప్రకాశం,బాపట్ల జిల్లాలకు కొత్త కలెక్టర్లు వచ్చారు. వారు జిల్లా పర్యటనలు చేస్తూ స్థానిక పరిస్థితులు, సమస్యలపై అవగాహన పెంచుకుంటున్నారు. జిల్లా స్థాయిలో అధికారుల బదిలీలు జరగాల్సి ఉంది. ఎన్నికల సందర్భంగా వచ్చిన అధికారులు తమ పాత స్థానాలకు వెళ్లేందుకు సమాయత్తం అవుతున్నారు. ఈ మేరకు ప్రజాప్రతినిధులను కలుస్తున్నారు. దీంతో పాటు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు పాలనలో పట్టు సాధించే దిశగా నియోజకవర్గ పర్యటనలు చేస్తూ.. అధికారులతో సమావేశాలు జరుపుతున్నారు. దీర్ఘకాలంగా కొలువై ఉన్న సమస్యలపై దృష్టి పెట్టారు. సమర్థులైన అధికారులను తెచ్చేందుకు కసరత్తు జరుపుతున్నారు. మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి ప్రకాశం జిల్లా అధికారులతో సమీక్ష జరిపారు. బాపట్ల జిల్లాకు చెందిన మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, జిల్లాలోని నియోజకవర్గ శాసనసభ్యులు బాపట్ల కలెక్టరేట్‌లో జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం ద్వారా విద్యుత్, జల వనరులు, వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యశాఖ, గ్రామీణ నీటిసరఫరా, పబ్లిక్ హెల్త్, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, తాగునీటి కొరత ఉన్నందున పశ్చిమ కష్ణా డెల్టా నుంచి తాగునీరు విడుదల చేస్తున్న క్రమంలో నీటిచౌర్యం జరగకుండా అధికారులు చూడాలని, 90 వేల ఎకరాలకు సాగునీరు, లక్షలాది మందికి తాగునీరు అందించే గుండ్లకమ్మ నదిపై మల్లవరం డ్యాం గేట్ల ఏర్పాటు గురించి చర్చించారు.

జిల్లాలోని సముద్రతీర ప్రాంతాలలో పర్యాటకుల రక్షణ కోసం తగిన చర్యలు తీసుకున్న అనంతరం శుక్రవారం నుంచి బీచ్‌లకు వచ్చేందుకు పోలీసులు అనుమతి ఇచ్చారు. రామాపురం బీచ్‌లో సముద్రస్నానాలకు వచ్చిన యువకులు వరుసగా మరణించిన నేపథ్యంలో సముద్రతీరానికి పర్యాటకుల రాకపై పోలీసులు నిషేధం విధించారు.పర్యాటకుల రక్షణ కోసం తీరంలో ఉన్న రీసార్టుల యాజమాన్యాల వారు ముందుకు వచ్చి పర్యాటకుల రక్షణ కోసం కొంత నిధిని ఏర్పాటు చేసి గజ ఈతగాళ్ళను నియమించారు. జిల్లాలో సముద్రస్నానాల కోసం ఎనిమిది ప్రాంతాలను ఎంపిక చేశారు.పర్యాటకుల రక్షణ కోసం లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్,హెచ్చరిక మైకులను సమకూర్చారు.

అన్నిరకాల నిత్యావసర సరుకుల ధరలు పెరిగిన నేపథ్యంలో బియ్యం, కందిపప్పులను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. జిల్లాల్లో ఉన్న రైస్, డాల్ మిల్లర్ల అసోసియేషన్ నాయకులతో జిల్లా అధికారులు నిత్యావసర సరుకుల ధరల తగ్గింపుపై చర్చించారు. ఈ మేరకు రారైస్ ఒక కిలో ధర రూ.48, స్టీమ్ రైస్ ఒక కిలో రూ.49, కందిపప్పు ఒక కిలో రూ.160 ధర నిర్ణయించి విక్రయించాలని నిర్ణయించారు. ప్రకాశం, బాపట్ల జిల్లాలలో ఉన్న పట్టణాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి విక్రయాలు చేపట్టారు. బయట మార్కెట్లో అధిక ధరలు ఉన్నందున ధరలు తగ్గేవరకు ప్రత్యేక కౌంటర్లు కొనసాగనున్నాయి. పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఈ ప్రత్యేక కౌంటర్లను మరిన్ని సరకులతో విస్తృతంగా ఏర్పాటు చేయాల్సి ఉంది.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా

క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు కృషి

- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల
- జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ సెలక్షన్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లాలో క్రికెట్ స్టేడియం, మరో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తామని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. స్థానిక లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీలో ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 51వ జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ సెలక్షన్ టోర్నమెంట్ ఆదివారం ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను జిల్లా ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్‌తో కలిసి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు బ్యాడ్మింటన్ ఆడి.. చిన్నారులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో అన్ని రకాల క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారన్నారు. గతంలో ఒంగోలులో మినీ స్టేడియం ఏర్పాటు చేశామని, క్రీడాకారులకు వసతులు కల్పించామన్నారు. తాను తొలిసారి లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీని సందర్శించటం జరిగిందని, ఇక్కడ అకాడమీని ఏర్పాటు చేసి ఎందరో క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించేందుకు కృషి చేస్తున్నారన్నారు. జిల్లాలో క్రికెట్ స్టేడియం ఏర్పాటు, ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. నేడు విద్యార్థులను క్రీడలను ప్రోత్సహించటం ఎంతైనా అవసరమని, తల్లిదండ్రులు ఆదిశగా ఆలోచన చేయాలని కోరారు. రానున్న కాలంలో జిల్లాలో క్రీడల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే దామచర్ల తెలియజేశారు. జిల్లా ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ ఆహ్లాదకర వాతావరంలో జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌ను ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులు నైపుణ్యాలను మెరుగు పరచుకొని రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పి.విజయకృష్ణ మాట్లాడుతూ 51వ జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ సెలక్షన్ టోర్నమెంట్ ఈనెల 13, 14 తేదీలలో నిర్వహిస్తున్నామన్నారు. అండర్-11, 13, 15, 17, 18 విభాగాలలో మొత్తం 147 మంది క్రీడాకారులు టోర్నమెంట్ లో పాల్గొంటున్నారని, వీరిలో గెలుపొంది. విజేత, ఉప విజేతను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని తెలియజేశారు. అనంతరం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, జిల్లా ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్, ఏఎస్పీ కె.నాగేశ్వరరావును అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు. కార్యక్రమంలో ప్రత్తిపాటి ప్రసాదరావు, ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఛైర్మన్ అద్దంకి మురళీకృష్ణ, అధ్యక్షులు జెఎస్ లక్ష్మణ రెడ్డి, కోశాధికారి అశోక్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు ఎం.రఘు, క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దామచర్ల, ఎస్పీ సుమిత్ సునీల్

ఏఎస్పీ నాగేశ్వరరావును సత్కరిస్తున్న నిర్వాహకులు